## కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది - ఎంపీ పుట్టా మహేష్ కుమార్




తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

THE LARGEST TELUGU DAILY NEWS PAPER

ఎడిటర్: బక్క రవీందర్ సంపుటి:1 . సంచిక 174 ఆదివారం,26-01-2025

Hyderabad · Rangareddy · Mahaboob Nagar · Medak · Karimnagar · Warangal · Khammam · Nalgonda. Adilabad. Nizamabad.





## మెట్రో ప్రయాణికులకు శుభవార్త

స్టేషన్ నుంచి గమ్యస్థానాలకు చేరుకోవడాన్ని సులభతరం చేసిన మెట్రో రైలు
ఈవీ జీప్ వాహనాలతో గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని వెల్లడి
వాహనాలను ప్రారంభించిన మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి


డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:



## విజయసాయి రాజీనామాను ఆమోదించిన రాజ్యసభ

విజయసాయిరెడ్డి తన రాజ్యసభ సభ్యత్వానికి చేసిన రాజీనామాను రాజ్యసభ చైర్మన్, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ ఆమోదించారు. విజయసాయి తన రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మట్ లో అందజేయడంతో ఆ రాజీనామాను ఉప రాష్ట్రపతి వెంటనే ఆమోదించారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ బులెటిన్ విడుదల చేశారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:



## విజయసాయిరెడ్డి పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ఫైర్

రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఇదే సమయంలో ఆయనపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన కుటుంబం, తన పిల్లలపై విజయసాయిరెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని మండిపడ్డారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:



## పార్టీ పై నమ్మకం లేకపోతే ఎవరైనా వెళ్లిపోతారన్న చంద్రబాబు

రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంపై ఏపీ ముఖ్యమంత్రి స్పందించారు. దావోస్ పర్యటన వివరాలను వెల్లడించేందుకు చంద్రబాబు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయి రాజీనామా అంశాన్ని మీడియా ప్రతినిధులు లేవనెత్తగా చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
ఎవరికైనా నమ్మకం ఉంటేనే పార్టీలో ఉంటారని... లేకపోతే వెళ్లిపోతారని చంద్రబాబు అన్నారు. పార్టీ పరిస్థితి కూడా చాలా ముఖ్యమని అన్నారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:



## ప్రధాన వార్తలు

### కిషన్ రెడ్డిజీ.. బీఆర్ఎస్ స్క్రిప్ట్ చదవద్దు.. ఎంపీ చామల సూచన



కేంద్ర మంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డిపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఎంపీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ స్క్రిప్ట్ చదవడం మానుకోవాలని, ఇప్పటికైనా మార్పు చెందకపోతే ప్రజాదరణ కోల్పోతారంటూ చామల హెచ్చరించారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

### బీజేపీలోకి సునీల్ రావు



కరీంనగర్ మేయర్ సునీల్ రావు కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. సునీల్ రావుకు బండి సంజయ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

### జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి



గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకమని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందని, ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని రాష్ట్రపతి పేర్కొన్నారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

### ఆయనకి గొడ్డలి కలలోకి వచ్చిందేమో.. వంగలపూడి అనిత



గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకమని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందని, ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని రాష్ట్రపతి పేర్కొన్నారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

# రిపబ్లిక్ డే సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

**ఉ.7:30 నుంచి ఉ.11:30 వరకు ట్రాఫిక్ ఆంక్షలు**
**సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు..**
**రాజ్‌భవన్‌లో ఎట్ హోం సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు**
**పంజాగుట్ట, బేగంపేట్, సికింద్రాబాద్ వైపు..**
**వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచన**
**సికింద్రాబాద్ వెళ్లే ప్రయాణికులు..**
**షెడ్యూల్ కంటే ముందుగా స్టేషన్‌కు చేరుకోవాలని సూచన**



గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో హైదరాబాద్‌లో నేడు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే, రాజ్ భవన్‌లో ఎట్ హోం కార్యక్రమాల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నారు. జనవరి 26న ఉదయం ఏడున్నర గంటల నుంచి పదకొండున్నర గంటల వరకు పరేడ్ మైదానం పరిసరాల్లో, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు రాజ్ భవన్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.పంజాగుట్ట, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట, సికింద్రాబాద్ పరేడ్ మైదానం మార్గంలో వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. పరేడ్ మైదానం పరిసర ప్రాంతాలైన టివోలీ క్రాస్ రోడ్స్, ప్లాజా ఎక్స్ రోడ్స్ మార్గాలను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు కాస్త ముందుగా బయలుదేరి రైల్వే స్టేషన్‌కు చేరుకోవాలని పోలీసులు సూచించారు.



# ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు: సీఎం


డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా భారతదేశం వర్ధిల్లాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాం గ నిర్మాతలను స్మరిస్తూ సంవిధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఏడాదిలోనే అనేక ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టినట్లు ఓ ప్రకటనలో వివరించారు.

# పోచారంలో కూల్చివేతలపై స్పందించిన -హైడ్రా కమిషనర్ రంగనాథ్

పోచారంలో కూల్చివేతలపై స్పందించిన హైడ్రా కమిషనర్
భద్రత పేరిట 200 ఎకరాల చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టారు
అన్ని విషయాల్లో నిబంధనలు ఉల్లంఘించారు
పదుల ఎకరాల్లో ప్రభుత్వ భూమిని లాక్కొని..
ఎన్ఎంఆర్ సంస్థ కాంపౌండ్ వాల్ కట్టింది
బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ కొనసాగుతోంది
-హైడ్రా కమిషనర్ రంగనాథ్


డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:



# 30 మందికి పద్మశ్రీ అవార్డులు... జాబితా ఇదే

జోనస్ మాశెట్టి (వేదాంత గురు) - బ్రెజిల్
హర్వీందర్ సింగ్ (పారాలింపియన్ గోల్డ్ మెడల్ విన్నర్) - హర్యానా
భీమ్ సింగ్ భవేష్ (సామాజిక సేవ) - బీహార్
పి. దక్షిణామూర్తి (డోలు విద్వాంసుడు) - పుదుచ్చేరి
ఎల్. హంగ్ థింగ్ (వ్యవసాయం-పండ్లు) - నాగాలాండ్
బేరు సింగ్ చౌహాన్ (జానపద గాయకుడు) - మధ్యప్రదేశ్
షేఖా ఏజే అల్ సబాహ్ (యోగా) - కువైట్
నరేన్ గురుంగ్ (జానపద గాయకుడు) - నేపాల్
హరిమన్ శర్మ (యాపిల్ సాగుదారు) - హిమాచల్ ప్రదేశ్
జుమ్దే యోమ్‌గామ్ గామ్లిన్ (సామాజిక కార్యకర్త) - అరుణాచల్ ప్రదేశ్
విలాస్ దాంగ్రే (హోమియోపతి డాక్టర్) - మహారాష్ట్ర
వెంకప్ప అంబానీ సుగటేకర్ (జానపద గాయకుడు) - కర్ణాటక
నిర్మలాదేవి (చేతివృత్తులు) - బీహార్
జోయ్నచరణ్ బతారీ (థింసా కళాకారుడు) - అసోం
సురేశ్ సోనీ (సామాజిక కార్యకర్త - పేదల వైద్యుడు) - గుజరాత్
రాధా బహిన్ భట్ (సామాజిక కార్యకర్త) - ఉత్తరాఖండ్
పాండి రామ్ మాండవి (కళాకారుడు) - ఛత్తీస్‌గఢ్
లిబియా లోబో సర్దేశాయ్ (స్వాతంత్ర సమరయోధురాలు) - గోవా
గోకుల్ చంద్రదాస్ (కళలు) - పశ్చిమ బెంగాల్
సాల్లీ హోల్కర్ (చేనేత) - మధ్యప్రదేశ్
మారుతీ భుజరంగ్ రావు (సాంస్కృతికం, విద్య) - మహారాష్ట్ర
బతూల్ బేగమ్ (జానపద కళాకారిణి) - రాజస్థాన్
వేలు ఆసన్ (డప్పు వాద్యకళాకారుడు) - తమిళనాడు
భీమవ్వ దొడ్డబాలప్ప శిల్యేక్యాతర (తోలుబొమ్మలాట) - కర్ణాటక
పర్మార్ లవ్జీభాయ్ నాగ్జీబాయ్ (చేనేత) - గుజరాత్
విజయలక్ష్మి దేశ్ మానే (వైద్యం) - కర్ణాటక
చైత్రం దేవ్ చంద్ పవార్ (పర్యావరణ పరిరక్షణ) - మహారాష్ట్ర
జగదీశ్ జోషిలా (సాహిత్యం) - మధ్యప్రదేశ్
నీర్జా భట్లా (గైనకాలజిస్ట్) - ఢిల్లీ
హ్యూ, కొల్లీన్ గాంట్జర్ (సాహిత్యం, విద్య-ట్రావెల్) - ఉత్తరాఖండ్

### బ్రెజిల్ వేదాంతగురు జోనస్ మాశెట్టికి పద్మశ్రీ
### పారాలింపియన్ గోల్డ్ మెడల్ విన్నర్ హర్వీందర్‌ను వరించిన పద్మ
### నేపాల్ జానపద గాయకుడు బేరు సింగ్ చౌహాన్‌కు పద్మశ్రీ



డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులను అందిస్తారు. పద్మశ్రీ అవార్డు ముప్పై మందిని వరించింది.

ఈ అత్యున్నత పౌర పురస్కార అవార్డులను మూడు కేటగిరిలలో ప్రదానం చేస్తారు. పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులుగా అందజేస్తారు. ముఖ్యంగా సామాజిక సేవ, విద్య, ప్రజా వ్యవహారాలు, ఇంజినీరింగ్, క్రీడలు, వైద్యం, సాహిత్యం, కళలు, సైన్స్, వాణిజ్యం, పరిశ్రమలు పౌర సేవ వంటి విభిన్న రంగాల్లో అందించిన అత్యుత్తమ ప్రతిభకు గాను ఈ మూడు అవార్డులను దేశ పౌరులకు అందజేస్తారు. ఇందులో భాగంగా శనివారం కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డుల జాబితాను విడుదల చేసింది.

